క్లుప్తంగా

జగనన్నపై దాడి చేయడం సిగ్గుచేటు


పంగులూరులో నిరసన ర్యాలీ చేస్తున్న నాయకులు

జే.పంగులూరు: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సిద్ధం బస్సు యాత్ర చేపట్టిన నాటి నుంచి ఆయన వెంట జన సంద్రంలా రాష్ట్ర ప్రజలు అభిమాని చూపుతున్నారు. అది చూసి ఓర్వ లేక, ప్రజాభిమానం పొందలేక జగనన్నపై భౌతిక దాడులకు తెగబడుతున్నారని మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బిజ్జిం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ స్వయంపు హనుమంతు రావు అన్నారు. మండల పరిధిలోని పంగులూరు గ్రామంలో జగనన్నపై జరిగిన దాడికి ఆదివారం నిరసనగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర భట్రాజుల కార్పొరేషన్ డైరెక్టర్ చక్రవరం జ్యోతి, రాష్ట్ర వడ్డేర కార్పొరేషన్ డైరెక్టర్ పల్లపు రాము, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చక్రవరం భాస్కర్ రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సందిపోగు బుజ్జి అన్ని గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిపై దాడి హేయం..

ఇంకొల్లు (చినగంజాం): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి అతిహేయమైన చర్య అని మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు అన్నారు. ఆదివారం ఇంకొల్లు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం జగన్ నిర్వహిస్తున్న బస్సుయాత్రకు వస్తున్న స్పందన చూసి ప్రతి పక్ష నాయకులు వెన్నులో చెమట పట్టిందన్నారు. ఓర్వలేక ఇటువంటి దాడులు చేయడం పిరికిపందల చర్య అని అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ మండప నిర్మాణానికి విరాళం

అద్దంకి: ప్రముఖ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి రాతి ముఖమండప నిర్మాణానికి తమ వంతుగా దాతలు విరాళాలు ఇస్తున్నారు. దానిలో భాగంగా ఆదివారం పట్టణానికి చెందిన దాత కుందా వెంకట సత్యానారాయణ, బాలకుమారి దంపతులు రూ.1 లక్షను విరాళంగా దేవదాయ శాఖ అధికారులకు అందజేశారు.

ట్రై సైకిల్, చీరలు పంపిణీ

అద్దంకి రూరల్: వాసవీ క్లబ్, వనిత ఆధ్వర్యంలో క్లబ్ రిజనల్ చైర్మన్ వేర్పస్ విజిట్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక గీతీ మందిరంలో దివ్యాంగురాలికి ట్రైసైకిల్, 8 మందికి చీరెలు అందజేశారు. స్థానిక పాత బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ సాతులూరి చంద్రకళ, క్లబ్ ప్రెసిడెంట్ వీవీ ఆదినారాయణ, సెక్రటరీ గోల్ల పాపారావు, డిస్టిక్ ఆఫీసర్ ఛిన్ని మురళీ కృష్ణ,తమ్మన శ్రీనివాసరావు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


అద్దంకిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి


చీరాలలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం


పర్చూరులో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ


మార్టూరులో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బడుగు, బలహీన వర్గాల దైవం అంబేడ్కర్

- వాడవాడలా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి
- ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని నినాదాలు
- నివాళులర్పించిన అసెంబ్లీ అభ్యర్థులు వెంకటేష్, హనిమిరెడ్డి, బాలాజీ


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చీరాల అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్, నాయకులు

అద్దంకి రూరల్/జే.పంగులూరు/మేదరమెట్ల/బల్లికురవ/అద్దంకి: దేశంలో రాజ్యంగాన్ని రచించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేవుడయ్యారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పలు రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, దళిత నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు. యువత అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగాలని అద్దంకి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక బంగ్లా రోడ్‌లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ అంబేడ్కర్ ఒక మహాశక్తి అన్నారు. ఆయన చూపిన దారిలో ప్రజలంతా నడవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

■ కొరిశపాడు మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలను దళిత నాయకులు ఘనంగా నిర్వహించారు. మేదరమెట్ల సోమవరప్పాడులో మాజీ సర్పంచ్ జజ్జర ఆనందరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మేదరమెట్ల సెంటర్‌లో, కొరిశపాడు, పమిడిపాడు, రాచపూడి, పీ.గుడిపాడు, బొడ్డువానిపాలెం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు.

■ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని ఎమ్మార్పీఎస్ బాధ్యులు కందుకూరు పేతురు మాదిగ, ప్రత్తిపాటి నాగయ్య మాదిగ అన్నారు. బల్లికురవ, ఎస్ఎల్ గుడిపాడు, అంబడిపూడి, చెన్నుపల్లి, కూకట్లపల్లి, కొప్పరపాడు, కొణిదెన గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నక్కబొక్కలపాడు మాజీ సర్పంచ్ బండి పుల్లయ్య, కోటావారిపాలెం కోటి, మల్లా మహలక్షయ్య, సురభిరామారావు, ప్రభాకర్, మేదర ఇమ్మానియేల్, బండారు పార్థసారధి, బండి బాబూరావు, కృపారావు, కొణిదెన సర్పంచ్ కె. లేపాక్షి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

■ అద్దంకి నంబూరిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ పూలమాల వేసి నివాళి అర్పించారు. స్థానిక యువత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యువజన సంఘం ఆధ్వర్యంలో పేద మహిళలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, యూత్ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

■ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంగ్లా రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమల వేసి నివాళి అర్పించారు. అదే విధంగా ఇదే ఐక్యవేదిక ఆధ్వర్యంలో దివ్యాంగుల మధ్యలో జయంతి వేడుకలు నిర్వహించారు.

■ దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. మణికేశ్వరం గ్రామంలోని యానాది సంఘంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

అంబేద్కర్ మహనీయుడు చిరస్మరణీయుడు.. బాలాజీ

పర్చూరు (చినగంజాం)/కారంచేడు/మార్టూరు/యద్దనపూడి: బడుగు, బలహీన వర్గాల దేవుడు బీఆర్ అంబేద్కర్ అని పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా పర్చూరు బొమ్మల సెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన గొప్ప మేధావి అంబేడ్కర్ అని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అండగా ఉంటున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకా ఆనందకుమారి, వైస్ ఎంపీపీ కోట ప్రసన్న, సర్పంచ్ మల్లా అంజమ్మ, మాజీ ఎంపీపీ కోట హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు కఠారి అప్పారావు, మార్టూరు కన్వీనర్ పఠాన్ కాలేషావలి, గడ్డం మస్తాన్‌వలి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మైలా చిననాగేశ్వరరావు, రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి మాచవరపు రవికుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కట్టా రత్నరాజు, నాయకులు తులసి నాగేశ్వరరావు, కోలా శ్రీనివాసరావు, గాజుల రమేష్, దాసరి వెంకట్రావు, ఆకుల హేమంత్, గాదె సురేష్, తులసి నాగమణి, గేరా స్వరాజ్ కుమార్, కూరాకుల ఇస్సాక్, కే ప్రభుదాసు పాల్గొన్నారు.

■ మార్టూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. స్థానిక గన్నవరం రోడ్డులో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ కాలేషావలి, ఉపసర్పంచ్ కాకోలు రామారావు, అట్లూరు సుకుందరావు, బాబునాయక్, రాజానాయక్, సులేమాన్ ఉప్పలపాటి అనిల్, గడ్డం మస్తాన్‌వలి, షేక్ రషీద్, అంబేద్కర్ కాలనీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. చినగంజాం వైస్ ఎంపీపీ కే.బాబురావు చింతగుంపలో నివాళులర్పించారు.

■ కారంచేడు మండలంలోని జరుబులవారిపాలెంలోని ఆయన విగ్రహానికి గ్రామ సర్పంచ్ మాదాసు కుమారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాదాసు సుబ్బారావు, ఉప సర్పంచ్ చంద్రమ్మ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అందరి ఆరాధ్య దైవం డాక్టర్ అంబేడ్కర్.. వెంకటేష్

చీరాల రూరల్/చీరాల టౌన్/వేటపాలెం/చీరాల అర్బన్/చీరాల: నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం చీరాలలో ఘనంగా నిర్వహించారు. ముక్కోణం పార్కు సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముక్కోణం పార్కు సెంటర్‌లోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు రూపుమాపి రాజ్యాంగాన్ని సృష్టించి అన్ని వర్గాల సంక్షేమానికి ఆరాధ్యుడిగా నిలిచారన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ చిమటా సాంబు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండ్రు బాబ్జి, రూరల్ అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, గొట్టిపాటి ఎబినేజర్, కంపా అరుణ్, మల్లెల లలిత, పార్టీ నాయకులు వాసిమళ్ల వాసు, శ్రీను, దేవరపల్లి కుమార్‌బాబు, శిఖా సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలానే రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజా సంఘాలు, న్యాయవాదుల సంఘం తదితరులు పూలమాలలు నివాళులర్పించారు.

■ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వేటపాలెం ఎస్సై జీ సురేష్ అన్నారు. ఆదివారం స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో గల ఆయన విగ్రహానికి పలువురు పూల మాళలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతా శేషుబాబు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

■ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ హాలులో అధ్యక్షుడు గౌవర రమేష్ బాబు అధ్యక్షతన అంబేద్కర్ జయతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎం. రవికుమార్, బి. ఆరోగ్యరావు, ఎ. మణినాగ శయన, బి. విజయకుమార్, వాకర్స్ ఇంటర్నేషనల్ ఎస్ఆర్అండ్‌ఎం హైస్కూలు చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. సేవాకార్యక్రమంలో భాగంగా కోటయ్య అనాథాశ్రమానికి బియ్యం, వృద్ధులకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోలు దాసు రామకృష్ణ, చారుగుళ్ల గురుప్రసాద్, సభ్యులు ఎ. వీరాంజనేయులు, బి. వెంకటేశ్వర్లు, డి. రత్నబాబు, టి. వెంకట సుబ్బారావు, నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు. బీఎస్పీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ వద్దగల ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేరవపల్లి రంగారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

■ మండల కేంద్రమైన ఇంకొల్లులో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక సినిమా హాలు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో పూలమాల వేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బండ్ల వెంకట సుబ్బారావు, చిన్నిపూర్ణారావు, మాలిక్, సలీం, షంషుద్దీన్, ప్రసంగి, అయ్యప్ప, వందనం, బుజ్జి, సయ్యద్ సుభాని, సుబ్బారావు, బాబు, ఇస్తర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

■ చినగంజాం అంబేద్కర్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని ఆనందనగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మున్నం వెంకట నాగేశ్వరరెడ్డి, ఆసోది బ్రహ్మానందరెడ్డి, నూనె వెంకటేశ్వరు పాదర్తి ప్రకాష్, అల్లడి శ్యాంబాబు, టీ తిరుపతిరావు, మహ్మద్‌షా, కే విజయబాబు తదితరులు పాల్గొన్నారు,

■ అంబేద్కర్ ఎంప్లాయీస్ అసోసియేషన్, అంబేడ్కర్ యూత్, గ్రామ పెద్దలు సమక్షంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, సుమారు 10 కేజీల కేక్‌ను కట్ చేసి అందరికి పంచి పెట్టారు.


జేపీపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్, గ్రామస్తులు


వేటపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎస్సై, నాయకులు


అద్దంకిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దళిత నాయకులు


అద్దంకిలో బియ్యం పంపిణీ చేస్తున్న యువజన సంఘం సభ్యులు


సోమవరప్పాడులో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దళితులు

రజకులను ఆదుకుంది వైఎస్సార్ సీపీనే

- రజకుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్


రజకుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

చీరాల టౌన్: మనిషి హుందాతనాన్ని పెంచి చక్కగా దస్తులను శుభ్రం చేసే రజకులను గత ప్రభుత్వాలు విస్మరిస్తే సీఎం జగన్ మోహన్‌రెడ్డి గౌరవం ఇచ్చారని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని బాపనమ్మ కల్యాణ మండపంలో చీరాల నియోజకవర్గ రజకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేష్ మాట్లాడుతూ.. రజకులు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం పనిచేసిందని, రజకులకు చేదోడుగా ఏడాదికి రూ.10 వేలు అందించి ఆర్థిక భరోసా కల్పించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గత ప్రభుత్వాలు కేవలం రజకులను ఓటు బ్యాంకుగానే చూశాయని.. జగనన్న మాత్రం రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అటు రాజకీయాల్లో, నామినేటెడ్ పదవుల్లో తగిన గుర్తింపు అందించారన్నారు. రజకుల పట్ల వివక్షత లేకుండా జగనన్న పలు తీర్మానాలు చేసి అమలు చేస్తున్నారన్నారు. సమాజంలో మనుషులకు హుందాతనాన్ని, గౌవరాన్ని అందించే బట్టలను శుభ్రం చేస్తూ తరాలుగా జీవనం సాగించే రజకులకు ఏ ఇబ్బందులు ఉన్నా నేరుగా తనను కలవచ్చన్నారు. రజకులు అందరు ఐక్యంగా ఉండి మేలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పూర్తి మద్దతు ఇచ్చి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి తనను ఎమ్మెల్యేగా, సీఎంగా జగనన్న గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో రజకులకు ఉన్న పలు సమస్యలను రజక సంఘం నాయకులు వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రజక సంఘం నాయకులు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెంకటేష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ చిమటా సాంబు, భీమవరపు శ్రీనివాసరావు, తులసీరామ్, ఎం. బాజీ, వి.అనీల్, రమణ, వెంకయ్య, రాంబాబు, కిషోర్, ప్రశాంత్, చంద్ర అధిక సంఖ్యలో రజకులు పాల్గొన్నారు.


ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన రజకులు

వైఎస్సార్ సీపీ నాయకుల విస్తృత ప్రచారం


తూర్పుతక్కెళ్లపాడులో ప్రచారం చేస్తున్న నాయకులు


పర్చూరులో ఓటర్లను కలిసి ఓటు అడుగుతున్న నాయకులు

పర్చూరు (చినగంజాం): ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గ కేంద్రమైన పర్చూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ కఠారి అప్పారావు ఆధ్వర్యంలో పార్టీలోని వివిధ కేడర్‌లకు చెందిన నాయకులు ప్రచారంలో ఇంటింటికి తిరిగి సీఎం జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు వివరించి , రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి యడం బాలాజీని పర్చూరు అసెంబ్లీకి, నందిగం సురేష్‌ను బాపట్ల మెంట్‌కు గెలిపించాలని వారు కోరారు.

పంగులూరులో..

జే.పంగులూరు: వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం జోరందుకుంది. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, అద్దంకి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనమిరెడ్డిని, బాపట్ల పార్లమెంటరీ ఎంపీగా నందిగం సురేష్‌ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బీ శ్రీనివాసరెడ్డి, మండల స్వయంపు హనుమంతురావు ఓటర్లను అభ్యర్థిచారు. మండల పరిధిలోని తూర్పు తక్కెళ్లపాడు గ్రామంలో ఆదివారం వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడూరి అంజియ్య, గ్రామ నాయకులు వెంకటరామిరెడ్డి, విజయ్‌కుమార్, అకేంద్ర, తలారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లకు చేరుకున్న ఈవీఎంలు

పర్చూరు (చినగంజాం): ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)లు పర్చూరులోని స్ట్రాంగ్ రూమ్‌లకు చేరుకున్నాయి. స్థానిక భవనం అంజిరెడ్డి తులాబంధుల అర్జునయ్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లకు పర్చూరు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 362 ఈవీఎంలు, 448 వీవీప్యాట్‌లు వచ్చాయన్నారు. బాపట్ల పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి 359 ఈవీఎంలు, 430 వీవీప్యాట్‌లు గత రాత్రి ఎన్నికల రిటర్నింగ్ అధికారి జీ రవీందర్, సహాయ రిటర్నింగ్ అధికారులు సుబ్బయ్య, నాగరాజుల ఆధ్వర్యంలో చేరుకున్నాయి. ఈవీఎంల ర్యాండమైజేషన్ అనంతరం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి స్ట్రాంగ్ రూమ్‌లకు చేరుకున్న ఈవీఎంలకు రిజర్వ్ పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత కల్పించినట్లు ఆర్వో వివరించారు. ఇదే ప్రాంగణంలో గతంలో జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఇక్కడ ఉన్న 100 ఈవీఎంలను సోమవారం ఉదయం గుంటూరుకు తరలించనున్నట్లు ఎంపీడీవో ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు హాజరు కావాలని కోరారు.

తెలుగుదేశం పార్టీని వీడుతున్న నాయకులు

- సంతమాగులూరులో 40 కుటుంబాలు
- నూతలపాడులో 20 కుటుంబాలు చేరిక


వైఎస్సార్ సీపీలోకి చేరిన కొరిశపాడు నాయకులతో హనిమిరెడ్డి


పార్టీలో చేరిన వారితో అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి


పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ ఆధ్వర్యంలో చేరిన ముస్లింలు

సంతమాగులూరు (అద్దంకి రూరల్): సంతమాగులూరు కొప్పరం గ్రామానికి చెందిన 40 కుటుంబాలు వైఎస్సార్ సీపీ నాయకుడు గడ్డం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీని వీడి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సమక్షంలో ఆదివారం వైఎస్సార్ సీపీలోకి చేరారు. వీరిలో వడియరాజు కుటుంబాలు 20, ముస్లిం కుటుంబాలు 20 కుటుంబాల వారికి హనిమిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయో ఎన్నికల్లో కలిసి కట్టుగా పనిచేసి హనిమిరెడ్డిని, పార్లమెంటు అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

కొరిశపాడులో టీడీపీకి షాక్..

మేదరమెట్ల: జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనకు ఆకర్షితులైన పలువురు టీడీపీ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలోకి ఆదివారం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సమక్షంలో చేరారు. కొరిశపాడు గ్రామానికి చెందిన గుడిమెట్ల చినశేషయ్య, కసుకుర్తి కోటేశ్వరరావు, కాకుల పున్నయ్య, ఐదు కుటుంబాలకు చెందిన వారు పార్టీలో చేరగా వీరందరికీ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. చేరికలు గుడిమెట్ల పున్నయ్య ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు మారం వెంకారెడ్డి, బాపట్ల జిల్లా పార్టీ ఉపాధ్యక్ష్యుడు జ్యోతి హనుమంతరావు, రామశేషశర్మ, గుడిమెట్ల రత్నకుమార్, కాలే మాణిక్యారావు, బుర్రి రామారావు ఉన్నారు.

నూతలపాడులో 20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక..

పర్చూరు (చినగంజాం): మండలంలోని నూతలపాడుకు చెందిన 20 ముస్లిం కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. నూతలపాడు గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పర్చూరు అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ సమక్షంలో చేరారు. బాజీ (కోళ్ల ఫారం), నజీర్ బాషా (ఆర్ఎంపీ) ఆధ్వర్యంలో షేక్ బాషా, మాబు సుభాని, ఖాసిం సాహెబ్, బుడే, మీరావలి, రఫీ, అమీర్, మాబు చిన్న,బుజ్జి, స్వర్ణ బాజి, దరీసావలి, నూర్ బాషా, మస్తాన్‌వలి, సిద్ద సాహెబ్, ఇలియాజ్, బషీర్, గాలిబుడే, నూర్ బాషా చిన్న, మునీర్, అమీర్, సయ్యద్ నూర్ తదితర కుటుంబాలు పార్టీలో చేరారు. రాబోయే ఎన్నికల్లో ముస్లింలంతా ఐకమత్యంగా ఉండి మేలు చేసే ప్రభుత్వానికి తిరిగి పట్టంగట్టాలని ఆయన కోరారు. మీఅందరికీ అండగా ఉంటానన్నారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి పర్చూరు నియోజకవర్గంలో తనను గెలిపించాలని కోరారు.